# మొక్కల వర్గీకరణ

1. పుష్పాల ఆధారంగా మొక్కలను ఎన్ని రకాలుగా వర్గీకరించారు?

జ. రెండు 1)పుష్పించని మొక్కలు (Cryptogams)
2) పుష్పించే మొక్కలు (Phanerogams)

2. పుష్పించని మొక్కలను ఎన్ని తరగతులుగా విభజించారు, అవి ఏవి?

జ. మూడు. 1) థాలోఫైటా 2) బ్రయోఫైటా 3) టెరిడోఫైటా

3. థాలోఫైటాలోని విభాగాలు?

జ. 1) ఆల్గే 2) ఫంగి

4. ఆల్గే లేదా శైవలాలకు ఉదాహరణ?

జ. క్లామిడోమోనాస్, వాల్వాక్స్, నాస్టాక్

5. ఫంగి లేదా శిలీంధ్రాలకు ఉదాహరణ?

జ. కుక్కగొడుగు, రైజోపస్, మ్యూకార్

6. బ్రయోఫైటా మొక్కలకు ఉదాహరణ?

జ. మాస్ మొక్కలు

7. టెరిడోఫైటా మొక్కలకు ఉదాహరణ?

జ. ఫెర్న్ మొక్కలు

8. అలంకరణ కోసం పెంచే మొక్కలను ఏమంటారు?

జ. టెరిడోఫైటా మొక్కలు

9. పువ్వులు పూసి, కాయలు కాసే మొక్కల్ని ఏమంటారు?

జ. పుష్పించే మొక్కలు లేదా ఫెనిరోగామ్స్

SAKSHI

10. పుష్పించే మొక్కలను ఎన్ని తరగతులుగా విభజించారు, అవి ఏవి?
జ. రెండు. 1) వివృత బీజాలు 2) ఆవృత బీజాలు

11. బీజాలు ఫలంలో ఉండకుండా పైకి కనపడుతూ ఉండే మొక్కలు?
జ. వివృత బీజ మొక్కలు

12. వివృత బీజ మొక్కల్లోని పుష్పాల అమరికను ఏమంటారు?
జ. శంఖువులు లేదా కోన్స్

13. వివృత బీజ మొక్కలకు ఉదాహరణ?
జ. సైకస్, పైనస్

14. బీజాలు ఫలం లోపల ఉండే మొక్కలను ఏమంటారు?
జ. ఆవృత బీజాలు

15. మొక్కల బీజాలు లేదా విత్తనాల్లో ఒకే బీజదళం ఉండే వాటిని ఏమంటారు?
జ. ఏకదళ బీజాలు

16. ఏకదళ బీజ మొక్కలకు ఉదాహరణ?
జ. వరి, గోధుమ, జొన్న

17. మొక్కల విత్తనాల్లో రెండు బీజదళాలు ఉంటే వాటిని ఏమంటారు?
జ. ద్విదళ బీజాలు

18. ద్విదళ బీజ మొక్కలకు ఉదాహరణ?
జ. చిక్కుడు, బఠాని

19. పుష్పించని మొక్కల్లో అతిపెద్ద భాగం?
జ. థాలోఫైటా

20. స్వయం పోషక థాలోఫైట్‌లు అని వేటినంటారు?

జ. శైవలాలు లేదా ఆల్గే

21. పరపోషక థాలోఫైట్‌లు అని వేటినంటారు?

జ. శిలీంధ్రాలు

22. నీడ, తేమ ప్రదేశాల్లో పెరిగే మొక్కలు?

జ. బ్రయోఫైట మొక్కలు

23. వృక్ష రాజ్యంలో ఉభయజీవులు?

జ. బ్రయోఫైట మొక్కలు

24. ప్రసరణ కణజాలం కలిగి క్రిప్టోగాములు అని పిలిచే మొక్కలు?

జ. టెరిడోఫైట మొక్కలు

25. కుక్కగొడుగులు ఏ విభాగానికి చెందినవి?

జ. శిలీంధ్రాలు లేదా ఫంగి

## పరిమాణం ఆధారంగా మొక్కల వర్గీకరణ:

26. మొక్కలను పరిమాణం ఆధారంగా ఎన్ని రకాలుగా వర్గీకరించారు?

జ. మూడు. 1) గుల్మాలు 2) పొదలు 3) వృక్షాలు

27. సన్నని, మృదువైన కాండాన్ని కలిగి 3–4 అడుగుల ఎత్తు పెరిగే మొక్కలు?

జ. గుల్మాలు

28. గుల్మాలకు ఉదాహరణ?

జ. వరి, గోధుమ, ఆవాలు, బెండ, వంగ




29. గట్టి కాండం ఉండి, కాండం దిగువ నుంచి అనేక శాఖలు కలిగి కొంత ఎత్తు వరకు పెరిగే మొక్కలు?

జ. పొదలు

30. పొదలకు ఉదాహరణ?

జ. దానిమ్మ, గోరింట, నిమ్మ, గులాబి

31. వృక్షాలకు ఉదాహరణ?

జ. మర్రి, వేప, మామిడి, చింత

### జీవిత కాలం ఆధారంగా మొక్కల వర్గీకరణ:

32. జీవితకాలం ఆధారంగా మొక్కలను ఎన్ని రకాలుగా వర్గీకరించారు?

జ. మూడు. 1) ఏక వార్షికాలు 2) ద్వి వార్షికాలు 3) బహు వార్షికాలు

33. ఓ సంవత్సరం లోపల తమ జీవితకాలాన్ని పూర్తి చేసే మొక్కలను ఏమంటారు?

జ. ఏక వార్షికాలు

34. ఏక వార్షిక మొక్కలకు ఉదాహరణ?

జ. వరి, బెండ, జొన్న, గోధుమ, గుమ్మడి, బఠాని, ఆవాలు

35. జీవిత చక్రాన్ని రెండు సంవత్సరాల్లో పూర్తి చేసే మొక్కలను ఏమంటారు?

జ. ద్వి వార్షికాలు

36. ద్వి వార్షిక మొక్కలకు ఉదాహరణ?

జ. కారట్, బీట్‌రూట్, ముల్లంగి

37. రెండు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు జీవించే మొక్కలు?

జ. బహు వార్షికాలు

38. బహు వార్షిక మొక్కలకు ఉదాహరణ?

జ. మామిడి, చింత, వేప, జామ, సపోట, పారిజాతం

SAKSHI